ప్రజాశక్తి

శనివారం 8 మార్చి 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఆ రెండు హామీలపైనే ఆశలు

- 'వెలిగొండ', 'మార్కాపురం జిల్లా'పైనే అందరి దృష్టి
- నేడు మార్కాపురానికి సిఎం చంద్రబాబు రాక
- మహిళా దినోత్సవ సభకు హాజరు..
- పార్టీ క్యాడర్‌తోనూ భేటీ

సిఎం పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన హెలీప్యాడ్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

సిఎం చంద్రబాబునాయుడు శనివారం నాడు మార్కాపురం వస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో ఆయన పాల్గొంటారు. పట్టణానికి సమీపంలో సభ ఏర్పాట్లు చేశారు. సిఎం చంద్రబాబు ఎన్నికల ముందు అప్పటి ప్రభుత్వంపై చేపట్టిన పార్టీ కార్యక్రమంలో భాగంగా వచ్చారు. తర్వాత ఎన్నికల ప్రచార సభలకూ హాజరయ్యారు. ఆయా సందర్భాల్లో ఆ ప్రాంతానికి ఇచ్చిన హామీలు అలాగే ఉన్నాయి. ఆయన రాక నేపథ్యంలో ఇప్పుడు అందరి ఆశలూ వాటిపైనే ఉన్నాయి. సిఎం చంద్రబాబు ఏం చెబుతారు? వాటికి స్పష్టత ఏమిటి? అనే కోణంలో చర్చ సాగుతోంది. ప్రధానంగా రెండు అంశాలే కీలకంగా ఉన్నాయి. మొదటిది వెలిగొండ ప్రాజెక్టు. రెండోది మార్కాపురం జిల్లా ఏర్పాటు. ఈ రెండూ ఇప్పుడు సందిగ్ధంగానే మిగిలాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే చేపడతామని ఇచ్చిన హామీలు ఇంకా అపరిష్కృతంగానే మిగిలాయి. వెలిగొండకు నిధుల కేటాయింపుదే ఆటంకంగా మారింది. రాష్ట్రంలో పోలవరం తర్వాత వెలిగొండ ప్రాజెక్టు ప్రాధాన్యతగా ఉంది. అయితే దీనికి నిధులు కేటాయింపే ప్రధాన సమస్యగా మారింది. దీన్ని రెండేళ్లలో పూర్తిచేస్తామని ప్రకటించారు. ఇప్పటికే 8 నెలలు గడిచింది. మరో ఏడాదిలో పూర్తి కావాలి. ఈ ఏడాది

▶ 3లో

ప్రజాచైతన్య యాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నేతలు

స్థానిక సమస్యలపై నేటి నుంచి ప్రజాచైతన్య యాత్రలు

8లో ▲

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 525/2024

మొర్రిబోయిన రంగనాయకులు ..వాది

వర్సస్

తాటి శ్రీనివాసులు యాదవ్ ..ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

తాటి శ్రీనివాసులు యాదవ్ తండ్రి వెంకటయ్య, వయస్సు 36 సం.లు, హిందూ, ప్రైవేట్ ఉద్యోగి, ఇంటి నెం 250, వీధి నెం 400, టీచర్స్ కాలనీ, ఫస్ట్ ఫ్లోర్, లెఫ్ట్ సైడ్ బ్లాక్, గిద్దలూరు టౌన్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేదీ 17-03-2025న ఉదయం గం. 10:30 ని.లకు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై, నీఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో నీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయ డమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: గిద్దలూరు

తేదీ: 07-03-2025 ఇట్లు

శ్రీ చల్లగాలి పోలయ్య,
వాదిపరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజ శ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెంబర్:283/2023

పేరం రామలక్ష్మమ్మ ...వాది

వర్సెస్

అనుముల అంజయ్య ...ప్రతివాది

To,

అనుముల అంజయ్య, తండ్రి లక్ష్మయ్య, కట్ట శింగనపాలెం గ్రామం, బండి వెలిగండ్ల పోస్టు, దరిశి మండలం, ప్రకాశం జిల్లా...

అనువారికి పై నెంబరు దావాలో నీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు నీకు నోటీసులు పంపించినను జారీ కానందున శ్రీ కోర్టు వారు నీ నోటీసు నిమిత్తం వాయిదా తే.19-03-2025ది న అయి ఉన్నది. కావున పై తేదీన ఉదయం గం.10-30 ని. లకు నీవు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా కానీ శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర చడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ :19-03-2025

దరిశి

తేదీ : 07-03-2025 ఇట్లు

ఎం.వి.రమణ కిషోర్, బీకాం ఎల్.ఎల్.బి,
అడ్వకేట్ మరియు నోటరీ
దరిశి, ప్రకాశం జిల్లా.
సెల్ :9948193224

నోటీసు

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్)వారి కోర్టులో

ఎ.యస్.నెం.161/2024

బిట్వీన్:

తాడిపర్తి శేషి రెడ్డి .....అప్పీలెంటు

మరియు

తాడిపర్తి నాగమ్మ వగైరాలు ... రెస్పాండెంట్లు

టు,

ఆర్-2:తాడిపర్తి సాంబి రెడ్డి, తండ్రి.లేటు కోటి రెడ్డి, నివాస డోర్ నెం.1-100,టి.చుండూరు (గ్రామం & మం), గుంటూరు జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా.

ఆర్-5:జొన్నల భానుమతమ్మ, భర్త.జగన్ మోహన్ రెడ్డి, నివాసం.4/21 బ్రాడీపేట, గుంటూరు.

పై నెంబరు అప్పీలు దావాలో 2 & 5వ రెస్పాండెంట్లు అయిన మీకు శ్రీకోర్టువారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టువారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా నోటీసు తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది.10-03-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ. గం.10.30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ,మీ అడ్వకేటు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే దావా మీ పరోక్షముగా విచారించి తీర్మానించబడును.

(శ్రీకోర్టువారిఉత్తర్వులప్రకారము)

వాయిదాతేది:10-03-2025

గుండవరపు పద్మవల్లి,
అప్పీలెంటు తరపు అడ్వకేట్,
కొత్తపేట,గుంటూరు,

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No : 526/2024

కాకర్ల రంగనాయకులు ..వాది

వర్సస్

తాటి శ్రీనివాసులు యాదవ్ ..ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

తాటి శ్రీనివాసులు యాదవ్ తండ్రి వెంకటయ్య, వయస్సు 36 సం.లు, హిందూ, ప్రైవేట్ ఉద్యోగి, ఇంటి నెం 250, వీధి నెం 400, టీచర్స్ కాలనీ, ఫస్ట్ ఫ్లోర్, లెఫ్ట్ సైడ్ బ్లాక్, గిద్దలూరు టౌన్, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేదీ :18-03-2025న ఉదయం గం. 10:30ని.లకు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై, నీ ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో నీపరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

స్థలం: గిద్దలూరు

తేదీ: 07-03-2025 ఇట్లు

శ్రీ చల్లగాలి పోలయ్య,
వాదిపరం అడ్వకేట్,
గిద్దలూరు.

CHANGE OF SURNAME

I, MUTCHU LAVANYA D/o.MARRIBOINA SRINIVASA RAO W/o.MATCHU PHANI TEJA
Residing at D.No:4-117, Kranthi Nagar Colony, Mukthinuthalapadu Village, Ongole Mandal, Prakasam District, Andhra Pradesh,
I have changed my surname as
MUTCHU LAVANYA to MARRIBOINA LAVANYA D/o. MARRIBOINA SRINIVASA RAO w/o. MUTCHU PHANI TEJA
Hence after my name is know as
MARRIBOINA LAVANYA

ఒరిజినల్ దస్తావేజు పోయినది

ప్రకాశం జిల్లా, ఒంగోలు నివాసి **దేవర బుచ్చమ్మ @ బిచ్చమ్మ, భర్త గురవయ్య** గారు మాకు ఇచ్చిన సంజాయిషి మేరకు ఈ క్రింది విధంగా యవన్మంది ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, ప్రకాశం జిల్లా, ఒంగోలు, క్లాపేటలో నివాసం డోర్ నెం:54-1-45(బి) వారి ఒరిజినల్ **దస్తావేజు నెం.4931/1985** ఒంగోలు సబ్‌రిజిస్ట్రారు ఆఫీస్‌లో రిజిస్టర్ కాబడిన విక్రయ దస్తావేజు ఒంగోలు ఆర్.టి.సి బస్టాండ్ దగ్గర నుండి జిరాక్స్ సెంటర్‌కి వెళ్తున్న క్రమంలో ఒరిజినల్ దస్తావేజు పోయినది. కావున పైన పేర్కొన్న దస్తావేజు ఎవరికైన దొరికిన యెడల వాటిని ఈ క్రింది అడ్రస్‌లో అందజేయగలరు. ఈ దస్తావేజు ఉపయోగించిన ఏమైన అగ్రిమెంట్ వగైరాలు సృష్టించిన యెడల వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

షెడ్యూల్ : ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్‌రిజిస్ట్రేషన్ ఇలాకా, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ ఏరియా, క్రిష్టియన్ బజార్ క్లాపేట 5వ లైను, వార్డు నెం.06, బ్లాక్ నెం.10, **SSC నెం.4353606036767**, డోర్ నెం.54-1-45(13), **అసెస్‌మెంట్ నెం.1035009708** నగర సర్వే నెం.**461** విస్తీర్ణంలో **32** చ॥గజాలు లేదా **288** చ॥ అడుగులు ఇంటికి హద్దులు: **తూర్పు :** పడతపు పెదవెంకటేశ్వర్లు ఇల్లు, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం :** పీసుపాటి రాంబొట్లుకి అమ్మబడిన స్థలం.

ఇట్లు... **శిఖాకొల్లి రమేష్,** అడ్వకేట్
'ఎ' బ్లాక్, షాప్ నెం:5ఎ, 4ఎ అంతస్తు, గుప్తాస్ స్క్వైయర్,
ఒంగోలు-523002, ప్రకాశం జిల్లా. సెల్ : **9949136259.**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీమతి బచ్చు శైలజ, భర్త: బచ్చు సతీష్ కృష్ణ, ఫ్లాట్ నెం.302, అభిరామ్ ఎన్‌క్లేవ్, రిక్షాల బజార్, ఇస్లాంపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001. **2. శ్రీ బచ్చు సతీష్ కృష్ణ,** తండ్రి: శరభేశ్వరరావు, ఫ్లాట్ నెం.302, అభిరామ్ ఎన్‌క్లేవ్, రిక్షాల బజార్, ఇస్లాంపేట, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీమతి బచ్చు శైలజ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.26-05-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.07-12-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినముల తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.26-05-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్, తాడేపల్లి మండలం, కుంచనపల్లి గ్రామ పంచాయితీ, సర్వే.నెం.83/9, (పాత డోర్.నెం.6-4) సిన్‌హా రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో మొదటి అంతస్తులో 1511 చ.అ.ల విస్తీర్ణం (1209 చ.అ.ల ప్లింత్ ఏరియా మరియు 302 చ.అ.ల కామన్ ఏరియాతో పాటు 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా), 3383.40 చ.గ.ల విస్తీర్ణంలో 54.52 చ.గ.ల అవిభక్త మరియు పేర్కొనబడని ఏరియాలో అన్ని ఉపకరణాలు మరియు సౌకర్యాలు గల ఫ్లాట్ బేరింగ్ నెం.ఎఫ్.1 శ్రీమతి బచ్చు శైలజ, భర్త: బచ్చు సతీష్ కృష్ణకు చెందినది. మొత్తం స్థలం హద్దులు: **తూర్పు:** మేకల హనుమంతరావు గారి ఆస్తి, **పడమర:** మేకల శ్రీనివాసరావు గారి ఆస్తి, **ఉత్తరం:** శేషంశెట్టి సుబ్బారావు గారి మిగిలిన ఆస్తి, **దక్షిణం:** పోలిమెర డొంక, నివాస ఫ్లాట్ సరిహద్దులు: **తూర్పు:** సాధారణ కారిడార్, **దక్షిణం:** శూన్యాకాశము, **ఉత్తరం:** సైడ్ సెట్‌బ్యాక్, **పడమర:** శూన్యాకాశము.

తేది: 04.03.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీ సింగరాజు లక్ష్మణ్ కుమార్, తండ్రి: సుబ్బా రావు, డి.నెం: 19-7-31, ఎన్.టి.ఆర్ విగ్రహం దగ్గర, బండ్లమిట్ట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఏపి-523001. **2. శ్రీ సింగరాజు సుబ్బా రావు,** తండ్రి: శ్రీ హనుమంత రావు, డి.నెం: 19-7-31, ఎన్.టి.ఆర్ విగ్రహం దగ్గర, బండ్లమిట్ట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఏపి-523001. **3. శ్రీ సింగరాజు లక్ష్మణ్ కుమార్,** తండ్రి: సుబ్బారావు, ఫ్లాట్ నెం.101, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్. రాంబాబు టవర్స్, సర్వే.నెం.564, కొత్తపట్నం రోడ్డు, కార్తికేయ నగర్, కొప్పోలు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ప్రకాశం జిల్లా-523002. **4. శ్రీ సింగరాజు సుబ్బా రావు,** తండ్రి: శ్రీ హనుమంత రావు, ఫ్లాట్ నెం.101, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్. రాంబాబు టవర్స్, సర్వే.నెం.564, కొత్తపట్నం రోడ్డు, కార్తికేయ నగర్, కొప్పోలు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ప్రకాశం జిల్లా-523002.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ సింగరాజు లక్ష్మణ్ కుమార్ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.28-06-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.03-07-2023** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినముల తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.28-06-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, కొప్పోలు, కార్తికేయ నగర్, కొత్తపట్నం రోడ్డు, కొప్పోలు గ్రామం సర్వే.నెం.564, ఎస్.రాంబాబు టవర్స్‌లో బిల్టప్ ఏరియా 1150 చ.అ.ల విస్తీర్ణంలో (990 చ.అ.ల ప్లింత్ ఏరియా, 100 చ.అ.ల కామన్ ఏరియా & కార్ పార్కింగ్ ఏరియా 60 చ.అ.లు) లలో 473.7/9 చ.గ.ల స్థలంలో విభజించబడని & పేర్కొనబడని 35.44 చ.గ.ల విస్తీర్ణం గల శ్రీ సింగరాజు లక్ష్మణ్ కుమార్ గారికి చెందిన గ్రౌండ్ ఫ్లోర్‌లోని రెసిడెన్షియల్ ఫ్లాట్ బేరింగ్ ఫ్లాట్ నెం.101 మరియు స్థలం హద్దులు: **తూర్పు:** అదే సర్వే నెంబర్‌లో మిగిలిన ఆస్తి, **దక్షిణం:** మన్నెం శేషమ్మ, వెంకట సురేష్ బాబు మరియు వుల్లంగుల భారతి గార్ల ఆస్తి, **పడమర:**30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** సింగరాజు శ్రీలక్ష్మి గారి ఆస్తి. నివాస ఫ్లాట్ హద్దులు: **తూర్పు:** శూన్యాకాశము, **దక్షిణం:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము, **పడమర:** కారిడార్ & ఫ్లాట్ నెం.102కి ఉమ్మడి గోడ.

తేది: 04.03.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ,
4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం,
ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీ గోపిశెట్టి సాయి కృష్ణ, తండ్రి: వెంకటేశ్వర రావు, డి.నెం: 20-1-20,టి.బి రోడ్డు, బండ్లమిట్ట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఏపి-523001. **2. శ్రీ గోపిశెట్టి సాయి కృష్ణ,** తండ్రి: వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం.103, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్. రాంబాబు టవర్స్, సర్వే.నెం.564, కొత్తపట్నం రోడ్డు, కార్తికేయ నగర్, కొప్పోలు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ప్రకాశం జిల్లా-523002. **3. శ్రీమతి గోపిశెట్టి బుజ్జమ్మ,** భర్త: వెంకటేశ్వరరావు, డి.నెం: 20-1-20, టి.బి రోడ్డు, బండ్లమిట్ట, ఒంగోలు, ప్రకాశం జిల్లా, ఏపి-523001. **4. శ్రీమతి గోపిశెట్టి బుజ్జమ్మ,** భర్త: వెంకటేశ్వరరావు, ఫ్లాట్ నెం.103, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్. రాంబాబు టవర్స్, సర్వే.నెం.564, కొత్తపట్నం రోడ్డు, కార్తికేయ నగర్, కొప్పోలు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, ప్రకాశం జిల్లా-523002.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ గోపిశెట్టి సాయి కృష్ణ కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.28-06-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.03-07-2023** న అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినముల తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.28-06-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:

ప్రకాశం జిల్లా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, కొప్పోలు, కార్తికేయ నగర్, కొత్తపట్నం రోడ్డు, కొప్పోలు గ్రామం సర్వే.నెం.564, ఎస్.రాంబాబు టవర్స్‌లో బిల్టప్ ఏరియా 1150 చ.అ.ల విస్తీర్ణంలో (990 చ.అ.ల ప్లింత్ ఏరియా, 100 చ.అ.ల కామన్ ఏరియా & కార్ పార్కింగ్ ఏరియా 60 చ.అ.లు) లలో 473.7/9 చ.గ.ల స్థలంలో విభజించబడని & పేర్కొనబడని 40 చ.గ.ల విస్తీర్ణం గల శ్రీ గోపిశెట్టి సాయి కృష్ణకు చెందిన గ్రౌండ్ ఫ్లోర్‌లోని రెసిడెన్షియల్ ఫ్లాట్ బేరింగ్ ఫ్లాట్ నెం.103 మరియు స్థలం హద్దులు: **తూర్పు:** అదే సర్వే నెంబర్‌లో మిగిలిన ఆస్తి, **దక్షిణం:** మన్నెం శేషమ్మ, వెంకట సురేష్ బాబు మరియు వుల్లంగుల భారతి గార్ల ఆస్తి, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** సింగరాజు శ్రీలక్ష్మి గారి ఆస్తి. నివాస ఫ్లాట్ హద్దులు: **తూర్పు:** కారిడార్, లిఫ్ట్ & మెట్లు, **దక్షిణం:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము.

తేది: 04.03.2025 **అధీకృత అధికారి**
ప్రదేశము: విజయవాడ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ఆ రెండు హామీలపైనే ఆశలు..

(మొదటిపేజీ తరువాయి)

దీనికి రూ.2 వేల కోట్ల నిధులు అవసరం కాగా ఇప్పుడు బడ్జెట్‌లో రూ.306 కోట్లు కేటాయించారు. అంటే దీనిపై ఎలాంటి దృష్టి ఉందో విదితమవుతోంది. నిర్వాసితులకు రూ.880 కోట్లు కావాలి. అప్పుడే అక్కడ నుంచి ఖాళీ చేసి బయటకు వస్తారు. అసలు వాళ్లను అక్కడ నుంచి తరలించే ప్రయత్నాలు కూడా చేయలేదు. సొరంగాల్లో పనులు కూడా అలాగే ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్లు చేసిన నిర్వాకం వల్ల పనులపై సందిగ్ధం నెలకొంది. రెండో సొరంగంలో తవ్విన మట్టిన మొదటి సొరంగంలో పోశారు. దాన్ని బయటకు తేవాలి. ఇంకా అనేక పనులు మిగిలే ఉన్నాయి. ఇప్పుడు సిఎం చంద్రబాబు పర్యటనలో వెలిగొండను స్కిప్ చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వెలిగొండకు సిఎం చంద్రబాబును తీసుకుపోవాలని భావించినా సిఎంఓ అంగీకరించలేదు. సిఎం కూడా ఇప్పుడున్న పరిస్థితుల్లో ఏం చెప్పాలో తెలియక వెలిగొండ వ్యవహారం పక్కనబెట్టేలా సిఎంఓ అధికారులకు ఆదేశాలు ఇచ్చారని సమాచారం. దీంతో ఆ వైపు వెళ్లే అవకాశం కూడా లేకుండా రోజంతా ఇక్కడే ఉంటున్నా కార్యక్రమాలు ఖరారు చేశారు. ఇక రెండో ఎజెండా మార్కాపురం జిల్లా ఏర్పాటు. ఎన్నికల సభలో గిద్దలూరు, మార్కాపురం, వైపాలెం.. మూడు చోట్లా ఇదేమాట చెప్పారు. అధికారంలోకి రాగానే మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీనిపైనా ఇప్పుడు కాలయాపన చేస్తున్నారు. రాష్ట్రంలో మరికొన్ని వినతులు వచ్చాయని, వాటిపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఇటీవల కందుకూరు వచ్చిన సందర్భంగా చంద్రబాబు చెప్పారు. మార్కాపురం విషయంలో స్పష్టత ఉంది. జిల్లాను ఏర్పాటు చేయాలనే నేతలు కూడా గట్టిగానే ఉన్నారు. అయితే అధికారికంగా చర్యలు లేవు. సిఎం స్థాయిలోనూ, క్యాబినెట్‌లోనూ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అయితే ఇంకా జిల్లా విషయంపై దృష్టి సారించలేదు. వెలిగొండపైనా రెండేళ్లలో పూర్తిచేస్తామనే హామీనే ఉంటుందని భావిస్తున్నారు. ఆఖరు దశకు చేరిన ఈ ప్రాజెక్టుకు నిధులపైనే ఆందోళన కలుగుతోంది. ఇక పశ్చిమప్రాంతంలో అనేక హామీలున్నాయి. వాటిపై ఇప్పుడు ఏ మేరకు స్పందిస్తారనేదీ చూడాలి. ప్రధానంగా మార్కాపురం జిల్లా, వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందనే భావిస్తున్నారు. ఇక సిఎం రోజంతా ఇక్కడే గడిపేలా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మహిళా దినోత్సవ సభ, వివిధ పథకాలకు సంబంధించి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలు, పథకాల ప్రారంభం ఉంటుంది. భోజన విరామం తర్వాత కూడా మహిళా లబ్ధిదారులతో భేటీ కానున్నారు. పార్టీ క్యాడర్‌తోనూ భేటీ ఉంటుంది. అనంతరం అధికారులతోనూ సమావేశం కానున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ మార్కాపురం సమీపంలోనే ఆయన గడపనున్నారు

నేడు స్వమిత్వ యోజనపై శిక్షణ

చెరుకుపల్లి : చెరుకుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో రేపల్లె డివిజన్ పరిధిలోని 9 మండలాల అధికారులు, సిబ్బందికి శనివారం ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిఎల్‌పిఒ శ్రీనివాసన్ తెలిపారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టబడిన స్వమిత్వ యోజన కార్యక్రమం ద్వారా ప్రజలకు చెందిన ఖాళీ స్థలాలు, ఇళ్లకు సరిహద్దులు గుర్తించడం, వివిధ అంశాలకు సంబంధించిన సర్వేపై శిక్షణా ఇవ్వనున్నట్లు తెలిపారు. రేపల్లె డివిజనల్ పరిధిలోని 9 మండలాల్లో ఎంపిక చేసిన గ్రామపంచాయతీల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు డ్రోన్, రోవర్ , గ్రామం లోని ప్రతీ ఇంటికీ ఖాళీ స్థలాల హద్దులు గుర్తింపు, యాజమాన్య గుర్తింపు కార్డులు జారీ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

పి 4 సర్వేపై అవగాహన

ప్రజాశక్తి-పర్చూరు : ప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామాల్లో పి 4 సర్వేను నిర్వహించాలని ఎంపిడిఒ వి. ప్రద్యుమ్న కుమార్ తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో పి4 సర్వేపై పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయాల ఉద్యోగులకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాల్లో అత్యంత పేదరికంలో ఉన్న 20 శాతం మందిని గుర్తించి వారికి ఆర్థిక ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం పి 4 సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేను శనివారం నుంచి ప్రారంభించాలన్నారు. సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేయాలన్నారు. ఇఒపిఆర్‌డి కె.సత్యనారాయణ మాట్లాడుతూ సర్వేపెండింగ్ లేకుండా సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లక్ష్యాలు పూర్తి చేయాలి : జేసీ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పక్కా గృహాల నిర్మాణంలో ప్రభుత్వం లక్ష్యాలను చేరుకోడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. గహ నిర్మాణాలపై సంబంధిత శాఖ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పక్కా గహాల నిర్మాణ లక్ష్యాలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో మొదటి త్రైమాసికంలో బాపట్ల జిల్లాకు 4,898 గహాలు పూర్తి చేయడం లక్ష్యమన్నారు. ప్రస్తుతం 454 గృహాల నిర్మాణం పూర్తికావడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. మండలాల వారి లక్ష్యాలలో 18 కంటే తక్కువ లక్ష్యాలను పూర్తిచేసిన ఇంజినీర్లకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని గహ నిర్మాణ శాఖ అధికారిని ఆదేశించారు. మిగిలినవన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయని వారిని ఉద్యోగం నుంచి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద గహ నిర్మాణాలలో పని దినాలు కల్పించాలన్నారు. నిర్దేశించిన మాదిరిగా 90 పని దినాలు చూపి లబ్ధిదారులకు కూలి సొమ్ము చెల్లించాలన్నారు. వేమూరు నియోజకవర్గంలో లేఔట్ వద్ద ఏర్పాటు చేసిన కరెంటు వైర్లు చోరీకి గురైన విషయం కలెక్టర్ ఆరా తీశారు. ఆర్థికంగా వెనుకబడిన లబ్ధిదారులకు ఇల్లు నిర్మించి ఇవ్వడానికి స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వై .వెంకటేశ్వరరావు, ఇఇలు, డిఇలు, ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

'వెల్లటూరు' వద్ద కాయ్ రాజా కాయ్

పట్టించుకోని పోలీసులు

ప్రజాశక్తి- భట్టిప్రోలు

మండల పరిధిలోని వెల్లటూరు, భట్టిప్రోలు గ్రామాల మధ్య వెల్లటూరు ఛానల్ సమీపంలో పెద్దఎత్తున్న పేకాట జూదం నిర్వహిస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా పేకాట ఆడుతున్నారు. దూరప్రాంతాల నుంచి కొందరు బైకులపై ఇక్కడికి వచ్చి పేకాట ఆడు తున్నారు. పేకాట జూదరుల రాకపోకల సమయంలో మొక్కజొన్న పంటలను ధ్వంసం అవుతున్నట్లు రైతులు వాపోతున్నారు. లక్షలాది రూపాలు పెట్టుబడి పెట్టిన సాగు చేసిన పంట ధ్వసం చేయడం ఏమిటని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ రోజూ లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నట్లు సమాచారం. పేకాట గురించి పోలీసులకు సమాచారం అందించినా వారు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. గత 15 రోజులుగా జూదరులు కండే దశలో ఉన్న మొక్కజొన్న పంటను బైకులతో ధ్వంసం చేస్తూ పేకాట ఆడుతున్నట్లు వారు తెలిపారు. ఆరుగాలం పాటు కష్టపడి పండించిన పంట కళ్ళముందే ధ్వంసం అవుతుంటే ఏమి చేయాలో పాలు పోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి, తమ పంట ధ్వంసం కాకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. లేక పోతే ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి- అద్దంకి

సైకిల్‌ను ఆటో ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని కలవకూరు రోడ్డులోనున్న రైస్ మిల్లు వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మండల పరిధిలోని వెంపరాల గ్రామానికి చెందిన మందా కోటేశ్వరరావు గాయపడ్డాడు. క్షతగాత్రుడిని 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మందుల పిచికారీలో జాగ్రత్తలు అవసరం

బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేటెడ్ ప్రసూనారాయణ

ప్రజాశక్తి- బాపట్ల

రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

పైర్లను ఆశించే చీడ పీడల నివారణకు వినియోగించే మందులను వెదజల్లే క్రమంలో రైతులు అత్యంత జాగ్రత్తవహించాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేటెడ్ ప్రసూనారాయణ తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాల కీటక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో పురుగు మందులను సురక్షిత వినియోగ పద్ధతులపై రైతులకు శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని శు క్రవారం నిర్వహించారు. ఈ సందర్భగా ప్రసూనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రాల్లో కీటక నాశన మందులు వినియోగంపై అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. పురుగు మందులను క్రమపద్ధతిలో వినియోగిస్తే రైతు కుటుంబానికి భద్రత ఉంటుందన్నారు. శిక్షణ అనంతరం ఎంపిక చేసిన రైతులకు వ్యక్తిగత భద్రతా, రక్షణ భద్రతా వస్త్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. పంట పొలాలపై పురుగు మందులను వెదజల్లేటప్పుడు ఈ వస్త్రాలను ప్రతి రైతు తప్పనిసరిగా ధరించి, విష ప్రభావం నుంచి తమను తాము కాపాడుకోవాలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి నిధుల వినియోగ సమన్వయకర్త డాక్టర్ కె. సుశీల మాట్లాడుతూ రైతులు మందుల పిచికారీ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన మత్యువాత పడుతున్నారన్నారు. ఇది ఆందోళన కలిగించే అంశమన్నారు. కీటకశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్.ఆర్.కోటేశ్వర రావు మాట్లాడుతూ పురుగు మందులు పిచికారీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించారు. సురక్ష పద్ధతులపై అవగాహన కల్పించారు.రిసోర్స్ పర్సన్ పి. సుధా జాకబ్ మాట్లాడుతూ రైతులు పురుగు మందులను పిచికారీ చేసేందుకు వివిధ రకాల పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో మూలపాలెం, మచ్చావారిపాలెం, బాపట్ల గ్రామానికి చెందిన 35 మంది రైతులు, రీచ్ ఎన్‌జిఒ ప్రతినిధి దివ్య, కీటక శాస్త్ర విభాగం అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇద్దరిపై పెట్రోల్‌తో దాడి

ఒకరు మృతి.. మరొకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెట్రోల్ దాడిలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మండల పరిధిలోని పెద్ద బొమ్మలాపురంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. పెద్దబొమ్మలాపురంలోని తూర్పుపల్లెకు చెందిన దూదేకుల ఖాసింపీరా, దూదేకుల నాగూర్‌వలి (20) కుటుంబాల మధ్య గత పది రోజులుగా పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఈ నేపథ్యంలో గొడవలు నివారించేందుకు గుంటూరు నుంచి నాగూర్‌వలి పెద్దమ్మ నూర్జహాన్ పెద్దబొమ్మలాపురం వచ్చింది. రోజులాగే నాగూర్‌వలి, నూర్జహాన్ ఇంటి బయట నిద్రించారు. తెల్లవారు జామున చలి మంట వేసుకున్నారు. ఇదే అదునుగా భావించిన ఖాసింపీరా పెట్రోల్ తెచ్చి వారిపై పోశాడు. దీంతో మంటలు పెద్ద ఎత్తున వ్యాపించాయి. నాగూర్‌వలి, నూర్జహాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నాగూర్‌వలి చనిపోయాడు. నూర్జహాన్ ప్రాణాలతో కొట్టుమిట్టాడుతోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాలు ఏర్పాటు

ప్రజాశక్తి -మేదరమెట్ల : కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామంలోని పిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బి. అంజయ్య ఆధ్వర్యంలో బాల, బాలికలతో చేశారు. బాలుర స్కౌట్స్ కు టంగుటూరి ప్రకాశం,బాలికల గైడ్స్‌కు కస్తూరిబా గాంధీ బందాలుగా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ వి. సుబ్రహ్మణ్య , గైడ్ కెప్టెన్ జ్వాలా లక్ష్మమ్మ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒరిజినల్ లింకు దస్తావేజు పోయినవి

చీరాల నగరానికి చెందిన సంక రాంబాబు S/o సంకా రామ్ మోహన్ రావు కు చీరాల రిజిస్టర్ ఆఫీస్ లో నమోదైన 5615/2010 నెంబర్లు గల ఒరిజినల్ లింకు దస్తావేజులు చీరాల ఎం.జి.సి మార్కెట్ నుండి చీరాల బస్‌స్టాండుకు వెళ్తుండగా పోయినవి. సంక రాంబాబు యాక్సిస్ బ్యాంక్‌లో రుణం పొందేందుకు దరఖాస్తు చేశారు. పోయిన దస్తావేజులు ఎవరికైనా దొరికినచో మరియు అభ్యంతరం ఉన్నచో వారంరోజుల లోపు ఈక్రింది చిరునామాకు తెలియపరచగలరు.

కె.వి.అర్.ఎన్. ముత్య ప్రసాద్,
న్యాయవాది, విజయవాడ.
మొబైల్ నెం: **9885574113**

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 110/2021

బూదాటి సత్యనారాయణ మరికొందరు ...వాదులు
Vs
బూదాటి శివలక్ష్మి@లక్ష్మి మరికొందరు..ప్రతివాదులు

To

D7) వేములపాటి భానుశ్రీ @ బూదాటి భానుశ్రీ W/o వేములపాటి హరి, రావిపాడు (గ్రామం,) కంభం (మండలం), ప్రకాశం (జిల్లా)

పై నంబరు దావాని వాదులు షెడ్యూల్ ఆస్తిలో బాగా పంపిణీ నిమిత్తం దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులు మేరకు మీరు తేది : 28-03-2025న ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల లోపు పై కోర్టువారి ఎదుట హాజరై తమ ఆక్షేపణలు తెలుపకొనేది. లేనిచో దావాని మీపరోక్షముగా తీర్మానింపబడును.

// కోర్టు వారికి ఉత్తర్వులతో //

అద్దంకి
తేది : **07-03-2025**

ఇట్లు
మోతుకూరి శుభాష్ బాబు
మురకొండ చంద్రశేఖర్
అడ్వకేట్స్, అద్దంకి

ధర్నాను జయప్రదం చేయాలి

రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు

ప్రజాశక్తి - పంగులూరు.

వ్యవసాయ రంగంలో డాక్టర్ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 10న గుంటూరులోని చుట్టుగుంట వద్దనున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు ఓ ప్రకటనలో కోరారు. పాలకవర్గాల వ్యవసాయ వ్యతిరేక విధానాలు కారణంగా వ్యవసాయం గిట్టుబాటు కావడం లేన్నారు. ఫలితంగా రైతులు అప్పులపాలు అవుతున్నారన్నారు. వ్యవసాయ పెట్టుబడును రోజురోజుకు పెరిగి పోతున్నాయన్నారు. గత మూడు సంవత్సరాల నుంచి చీడపీడలు, తెగుళ్ళు, ప్రకతి వైపరీత్యాల కారణంగా ప్రతి ఏటా దిగు బడులు తగ్గిపోతున్నాయన్నారు. పండిన కొద్దిపాటి పంటలకు కూడా గిట్టుబాటు ధరలు లేకపోవడం వలన రైతులు నష్ట పోతున్నారన్నారు. రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఆదుకోకపోగా భారాలను విపరీతంగా మోపుతున్నారని తెలిపారు. ఈ ఏడాది రైతులు పండించిన ఏ పంటకు సరైన ధరలు లేవని తెలిపారు. వ్యాపారుల సిండికేట్ అయి పంటలకు గిట్టుబాటు ధరలు రానివ్వకుండా అడ్డుపడుతున్నట్లు తెలిపారు. ఓ వైపు వ్యవసాయంలో పెట్టుబడులు పెరుగుతుంటే, మరోవైపు పంటల ధరలు నానాటికి దిగజారి పోతున్నాయని తెలిపారు. వ్యవసాయం దెబ్బతిని రైతులు నష్టపోవడానికి ప్రభుత్వ విధానాలే కారణమని ఆయన విమర్శించారు. వ్యవసాయాన్ని కాపాడుకునేందుకు రైతులు ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన అసరం ఉందన్నారు. స్వామినాథన్ కమిషన్ రిపోర్ట్‌లను అమలు చేసి ఉత్పత్తి ఖర్చుకు 50 శాతం పెంచి ధర నిర్ణయించి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ఓ పంట కాలానికి రైతులకు ఇచ్చిన అప్పులను రద్దు చేయాలన్నారు. శనగలు క్వింటా 8 వేలకు, మిర్చి రూ.18 వేలకు, బర్లీ పొగాకు 15 వేలకు, మొక్కజొన్న క్వింటా 2,500 , ధాన్యం బస్తా రూ.2,000 వేలకు కొనుగోలు చేయాలని లపనేని రామారావు డిమాండ్ చేశారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండల పరిధిలోని రాచూరు గ్రామానికి చెందిన మల్లెల వజ్ర కిరణ్ లివర్ సంబధిత వ్యాధితో ఒ. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. చికిత్స కోసం అయిన బిల్‌ను వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సిఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,00,182 మంజూరయ్యాయి. బాధితుడు మల్లెల వజ్ర కిరణ్‌కు రూ.1,00,182 చెక్కును ఎమ్మెల్యే నక్కా ఆనంబాబు చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు.

సైకిళ్లు అందజేస్తున్న దాతలు

విద్యార్థినులకు సైకిళ్లు అందజేత

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

స్థానిక మద్ది సత్యనారాయణ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చదువుతున్న బాలికలకు ఎఫర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ చేయూత ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సైకిళ్లు అందజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎఫర్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ, అమెరికాకు చెందిన ఏకం ఆర్థిక సహకారంతో చేయూత పథకం ద్వారా 50 మంది బాలికలకు ఎఫర్ట్ సేవా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాస్టి వెంకట మోహనరావు ఆధ్వర్యంలో సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి విద్యాప్రమాణాలు మెరుగుపరచడానికి అమెరికాకు చెందిన ఏకం సంస్థ సహకారంతో ఎఫర్ట్ సేవా సంస్థ కషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంల ఎంఇఒ వస్త్రం నాయక్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బండారు మెర్సీ జాయ్,రోటరీ అధ్యక్షుడు మద్దుమాల కోటేశ్వరరావు, ఈశ్వరప్రసాద్, జివి. ప్రసాద్,పార్వతి, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరాలు

ప్రజాశక్తి -బాపట్ల

ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని బాపట్ల ఏరియా వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ ఎం. భరత్ తెలిపారు. డాక్టర్ ఎన్‌టిఆర్ వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కాకుమాను మండలం అప్పాపురం, రేటూరు గ్రామాల్లో శుక్రవారం రక్తదాన శిబిరాలు నిర్వహించారు. గత నాలుగు రోజులుగా కళాశాల ఎన్‌ఎస్ఎస్ కార్యకర్తలు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రక్తదాన శిబిరాల్లో 15 మంది వ్యవసాయ ఇంజినీరింగ్ విద్యార్థులు, రేటూరు, అప్పాపురం గ్రామస్తులు రక్తదానం చేశారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా రేటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. 7, 8, 9 తరగతుల విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. రేటూరు ,అప్పాపురం గ్రామ రైతులకు హైడ్రోపోనిక్స్ అనే ఆధునిక వ్యవసాయ పద్ధతి ద్వారా మట్టి లేకుండా మొక్కల పెంపకాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో రేటూరు గ్రామ పంచాయతీ సర్పంచి సైదా, ఎన్‌ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు డి. విజయ్ కుమార్, కెలావణ్య , పీడీ వెంకటేశ్వర్లు టీచింగ్ అసోసియేట్ శేషారెడ్డి, ఎన్‌ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.



సిడిపిఒకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

10న అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి - రేపల్లె

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కారం కోరుతూ ఈనెల 10న విజయవాడలో నిర్వహిస్తున్న ధర్నా జయప్రదం చేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ, సిఐటియు మండల అధ్యక్షుడు సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్. మణిలాల్ కోరారు. సిపిడిఒ ఎం. సుచిత్రకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలకు గ్రాడ్యూటీ పెంచుతున్నట్లు ప్రకటించినట్లు తెలిపారు. అదే సందర్భంలో పెరిగినా ధరల ప్రకారం అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలన్నారు. గ్రాట్యూటీ అమలు, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చుతూ జీవోలు జారీ చేయాలని కోరారు. వర్కర్స్ హెల్పర్స్ అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. హెల్పర్లు ప్రమోషన్‌కు గైడెన్స్ రూపొంది ంచాలన్నారు. పెండింగ్‌లోఉన్న బిల్లులు, వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కేంద్ర బృందంతో డాక్టర్ విజయమ్మ

బాపట్లలో కేంద్ర బృందం పర్యటన

ప్రజాశక్తి - బాపట్ల

జాతీయ జనాభా నియంత్రణ కేంద్రం వైద్య బృందం డాక్టర్ రమణ , డాక్టర్ పాదాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయాన్ని శుక్రవారం సందర్శించారు. రాష్ట్రీయ బాల స్వాస్య, రాష్ట్రీయ కిషోర్ స్వాస్య, జాతీయ క్షయ నివారణ కార్యక్రమం లో భాగంగా కేంద్ర వైద్య బందం జిల్లాలో నాలుగు రోజులుగా పర్యటిస్తున్నారు. అందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విజయమ్మను కలిశారు. క్షేత్రస్థాయిలో కేంద్ర వైద్య బందం నగరం మండలం ధూళిపూడి, వెదుళ్ళపల్లి, వేటపాలెం, ఇంకొల్లు, గుంటుపల్లి వైద్య ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. పిల్లలు ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా బాపట్ల జిల్లా ముందు ఉంటుందని జిల్లా వైద్యఆరోగ్య అధికారి డాక్టర్ విజయమ్మ తెలిపారు. కార్యక్రమంలో ఎప్పటికప్పుడు మార్పులు ఎన్‌టిఇపి సహకారం అందిస్తామని విజయమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ సాదిక్, ప్రేమ పావని , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య

ప్రజాశక్తి- కొల్లూరు

కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య తెలిపారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ మావేశానికి మండల కమిటీ సభ్యులు టి.ఎరేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మోసపూరితమైన అబద్ధాలు, వాగ్ధానాలతో గద్దెక్కినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు గడుస్తూ ఒక హామీని కూడా అమలు చేయలేదని తెలిపారు. తల్లికి వందనం, ఉచిత గ్యాస్, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలకు బడ్జెట్‌లో సంపూర్ణ నిధులు కేటాయించలేదని తెలిపారు. కూటమి ప్రభుత్వ మోసాల గురించి ప్రజలకు తెలియజేసేందుకు సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 8 నుంచి 28 వరకూ ప్రచార యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొల్లూరు మండలంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ లో కూలీలతో కాకుండా యంత్రాలతో లోడింగ్ చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి. కృష్ణమోహన్ మండల కార్యదర్శి వేములపల్లి వెంకటరామయ్య, మండల కమిటీ సభ్యులు పంతగాని నాగమల్లేశ్వరరావు, బొనిగల సుబ్బారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గంగయ్య

రైతు సేవా కేంద్రాల ద్వారా అపరాల కొనుగోలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రైతు సేవాకేంద్రాలు, గుర్తించిన సొసైటీల ద్వారా శనగలు, మినుములు, పెసలను మద్దతు ధరతో కొనుగోలు చేయనున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. జిల్లాలోని రైతులు 1,46,975 ఎకరాల్లో శనగలు, మినుములు, పెసలు, ఇతర అపరాలు సాగుచేసినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు ఎపి మార్క్ఫెడ్, జాతీయ సంస్థ నాఫెడ్ తరపున రబీసీజన్ లో రైతులు పండించిన శనగలు క్వింటా రూ.5,650, మినుమలు, క్వింటా రూ.7,400,పెసలు క్వింటా రూ.8,682 చొప్పున కొనుగోలు చేయ నున్నట్లు తెలిపారు..ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతులు తమ పంటలను కొనుగోలు చేంద్రాల ద్వారా అమ్ముకోవచ్చునని తెలిపారు. రైతులు రైతు సేవాకేంద్రాల వద్దకు వెళ్ళి సిఎంయాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

చెరుకుపల్లి : రబీ సీజన్‌లో రైతులు పండించిన మినుములు, పెసలు, శనగలను ప్రభుత్వం కొనుగోలు చేయనుననట్లు ఎఒ ఎ.మహేష్‌బాబు తలెఇపారు. మినుములు క్వింటా ధర రూ.7,400, పెసలు క్వింటా రూ. 8, 682, శనగలు క్వింటా రూ.5,650 చొప్పున కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎఒ తెలిపారు. మద్దతు ధరలకు మినుములు, పెసలు, శనగలు అమ్ముకొనేందుకు ఈ క్రాప్ నమోదు చేయించుకున్న రైతులు తమ సమీప రైతు సేవ కేంద్రాలలో సంప్రదించాలన్నారు. ఏపీ మార్క్ ఫెడ్, జాతీయ సంస్థ నాఫెడ్ ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. . రైతులు తమ పంటలను అమ్ముకునేందుకు రైతు సేవా కేంద్రాలలో సంప్రదించి సిఎం యాప్ లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. బాపట్ల జిల్లా పరిధిలో మొత్తం 21,109 హెక్టార్లలో మినుములు,7,405 హెక్టార్లలో పెసలు,15,657 హెక్టార్లలో శనగ పంట సాగు చేసినట్లు ఎఒ తెలిపారు. ఆరుంభాక రైతు సేవ కేంద్రం వద్ద విక్రయించేందుకు రైతులు తెచ్చిన పెసలను మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ, ఎఒ పరిశీలించారు.

చెరుకుపల్లిలో పెసలు పరిశీలిస్తున్న అధికారులు

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు

యుఎఫ్‌బియు హెచ్చరిక

నిరసన తెలుపుతున్న బ్యాంకు ఉద్యోగులు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఐదు రోజుల వారపు పని దినాలు పనితీరు ఆధారిత ప్రోత్సాహకం, ఇతర డిమాండ్లతో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్(9) (యుఎఫ్‌బియు) పిలుపు మేరకు శుక్రవారం సాయంత్రం జాతీయ బ్యాంకుల ప్రధాన కార్యాలయాల వద్ద బ్యాంకు ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. సమస్యలు పరిష్కరించకుంటే దేశవ్యాప్త సమ్మె తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో యుఎఫ్‌బియు కన్వీనర్ రాజీవ్ రతన్ దేవ్, వివిధ అసోసియేషన్ల నేతలు రాజేష్ ఖన్నా, సుబ్బారావు, ఉమాశంకర్, సిహెచ్ శ్రీనివాసరావు, వి శ్రీనివాసరావు, షేక్ హసన్, బ్రహ్మయ్య నాయుడు, సుబ్రహ్మణ్యం, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

జనసేన కార్పొరేటర్ల పిలుపు

ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

త్వరలో జరగబోయే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ కార్పొరేటర్లు, నాయకులు, పార్టీ వీర మహిళలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఒంగోలులోని మాజీ మంత్రి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాలినేని కార్యాలయంలో పార్టీ ప్లీనరీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 14న పిఠాపురంలో పార్టీ ఆవిర్భావ సభ జరుగుతుందని తెలిపారు. జిల్లా నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు, పవన్ కళ్యాణ్ గారు అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, కార్పొరేటర్లు మలగా రమేష్, ఈదర వెంకట సురేష్‌బాబు, యనమదల నాగరాజు, నీలంరాజు సరోజ, తాడి కృష్ణలత, గోపాలరెడ్డి, గోలి లక్ష్మి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ పాల్గొన్నారు.

చట్టసభల్లో దూదేకులకు ప్రాతినిధ్యం కల్పించాలి

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న మీరావలి

చట్ట సభల్లో నూర్‌బాషా / దూదేకులకు ప్రాతినిధ్యం కల్పించాలని నూర్‌బాషా/ దూదేకుల బిసి సంక్షేమ సం ఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీరావలి డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో శుక్రవారం జరిగిన పాత్రి కేయుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం సాహెబ్, కోశాధికారి మురళి బాబు, జిల్లా గౌరవాధ్యక్షులు మీరా మొహిద్దీన్ పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు కృషి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మహిళా సాధికరత కోసం ప్రతి దశలో కృషి చేయాలని జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.జమున పిలుపునిచ్చారు. మహిళ సాధికారత ఫండ్ కోసం సిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ మాధవీలత రూ.10 వేలను సూపరింటెండెంట్‌కు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్ కుమార్, ఏఆర్ఎంఒ డాక్టర్ వి.చెంచయ్య ఉన్నారు.

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మహిళలకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

నిరీక్షణ ఇంకెన్నాళ్లు.?

సిఎం పర్యటనతో నిర్వాసితుల ఆశలు చిగురించేనా..!

ప్రజాశక్తి-మార్కాపురం

పాలకులు మారినా... ప్రభుత్వాలు మారుతున్నా... త్యాగం చేసిన వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల్లో మాత్రం నిరీక్షణ తప్పడం లేదు. 'వెలిగొండ ప్రాజెక్టు' మొదలై మూడు దశాబ్దాలు కావస్తున్నా.. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కోసం నేటికీ నిర్వాసితులు ఎదురుచూడక తప్పలేదు.. సిఎం చంద్రబాబు శనివారం నాడు మార్కాపురం రానున్న నేపథ్యంలో ఆయన ప్రకటన కోసం నిర్వాసితులు ఎదురు చూస్తున్నారు.!

ముంపు గ్రామాల్లోని నిర్వాసితుల త్యాగ ఫలితంగా 'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' నిర్మాణం జరుగుతోంది. సిఎం చంద్రబాబు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు శనివారం మార్కాపురం వస్తున్నారు. ఈ ప్రాంతానికి వస్తున్న ముఖ్యమంత్రి తమను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటారని నిర్వాసితులు ఆశలు పెంచుకున్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబు గట్టి హామీ ఇచ్చారు. వెలిగొండ పూర్తవుతుందని, నిర్వాసితులను మెరుగైన ప్యాకేజీతో సాగనంపుతామని చెప్పడం జరిగింది. అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల తరువాత మార్కాపురం చంద్రబాబు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. వెలిగొండ ప్రాజెక్టు జలాశయంలో (నల్లమల సాగర్) పెద్దారవీడు మండలంలోని సుంకేసుల, కలనూతల, కె.నాగులవరం, చింతలముడిపి, గుండంచెర్ల, మార్కాపురం మండలంలోని గొట్టిపడియ, అక్కచెరువుతండా, అర్ధవీడు మండలంలోని లక్ష్మీపురం, కృష్ణానగర్, సాయినగర్, రామలింగేశ్వరపురం గ్రామాలు మునిగిపోనున్నాయి. ఆయా గ్రామాల్లో తొలుత 5,219 మంది నిర్వాసిత కుటుంబాలను గుర్తించారు.

ఈ సర్వే 2006లో జరిగింది. ప్రాజెక్టు నత్తనడకన సాగడంతో రెండున్నర దశాబ్దకాలం గడిచింది. నేటికి వెలిగొండ ప్రాజెక్టు ఓ రూపుకు వచ్చింది. ఇప్పటి వరకు ముంపు గ్రామాల్లోనే నిర్వాసితులు జీవనం సాగిస్తున్నారు. 2006లో నిర్వాసితుల సంఖ్య ప్రకారం ప్యాకేజీ... పునరావాసం కల్పించేందుకు గతంలో ప్రభుత్వం చర్యలు తీసుకోగా... అక్కడి నిర్వాసితులు వ్యతిరేకించారు. నిర్వాసితుల సంఖ్య ఏటా పెరుగుతోంది... పిల్లలు పెద్దలయ్యారు... వివాహాలు చేసుకోవడంతో కుటుంబాలు పెరిగాయి. వారందరికీ ఆర్అండ్ఆర్ ప్యాకేజీతో పాటు పునరావాసం కల్పించాలని ఆందోళనలు జరిగాయి. ఈ నేపథ్యంలో 2019 డిసెంబర్ నాటికి 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులను నిర్వాసిత ప్యాకేజ్ క్రింద గుర్తిస్తామని చెప్పడం జరిగింది. దీంతో మరో 2099 మంది నిర్వాసితుల సంఖ్య పెరిగింది. 2019 లెక్కల ప్రకారం నిర్వా సితుల సంఖ్య 7,318కి చేరింది. వీరందరికీ వన్‌టైం సెటిల్ మెంట్ క్రింద ఒక్కో నిర్వాసితుడికి రూ.12.50 లక్షలు నగదు ఇచ్చేలా అధికారులు ఒప్పించారు. వన్‌టైం సెటిల్‌మెంట్ కిందకు రాని నిర్వాసితు లకు రూ.5.50 లక్షలతో పాటు పునరావాస కాలనీల్లో ఐదు సెంట్ల స్థలాన్ని కేటాయిస్తారు. నిర్వాసితుల కోసం మార్కాపురం మండలం లోని గోగులదిన్నె, ఇడుపూరు ఇలాఖాలోని దరిమడుగు సమీపాన, వేములకోట సమీపాన గల కోమటికుంట వద్ద, పెద్దారవీడు మండలంలోని తోకపల్లి గ్రామం వద్ద, బేస్తవారిపేట మండలంలోని ఒందుట్ల వద్ద పునరావాస కాలనీలు ఏర్పాటు చేశారు. ఎంపిక చేసిన కాలనీల్లో మౌలిక వసతులు మాత్రమే కల్పించారు. ఒక్క ఇంటినీ నిర్మించలేదు. ఇంటి నిర్మాణాలకు ప్రభు త్వం చెల్లించే పైకం గిట్టుబాటు కాదనే సాకుతో కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని తెలిసింది. నిర్వాసితులకు ఇప్పటికే చాలా అన్యాయం జరి గింది. ఎదుగూ బొదుగూ లేకుండా అసౌకర్యాల నడుమ నిర్వాసితులు జీవనం సాగిస్తున్నారు. ఈ విషయంలో సిఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపాలని, నిర్వాసితులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీకి చంద్రబాబు కట్టుబడి ఉంటారో లేదో చూడాలి మరి.!

మార్కెట్లోకి టొయోటా హైలక్స్ బ్లాక్ కారు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టొయోటా కిర్లోస్కర్ మోటార్ మార్కెట్లోకి మరో అధునాతన భద్రత సౌకర్యంతో హైలక్స్ బ్లాక్ ఎడిషన్ కారును పరిచయం చేసింది. భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ ను విడుదల చేస్తున్నట్లు శుక్రవారం నాడు ప్రకటించింది. టొయోటా కిర్లోస్కర్ మోటర్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ టొయోటా హైలక్స్ బ్లాక్ ఎడిషన్ కోసం బుకింగులు ఇప్పుడు కస్టమర్ల కోసం తెరిచి ఉన్నాయని చెప్పారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..

స్త్రీ లేకుంటే జననం లేదు.
స్త్రీ లేక పోతే గమనం లేదు.
స్త్రీ లేకుంటే సృష్టి లేదు..
ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో
అక్కడ దేవతలు ఉంటారని.
సకల సృష్టిని కంటికి
రెప్పలా తల్లిలా ఆదరించి
మన కోసం నిరంతరం శ్రమించే
మహిళా మూర్తులకు
అంతర్జాతీయ మహిళా
దినోత్సవ శుభాకాంక్షలు...

డాక్టర్ ఉప్పుటూరి ఆశ
వెటర్నరీ సర్జన్, డిఎల్‌డిఎ, ఒంగోలు

సమాన హక్కుల సాధన దిశగా ఉద్యమించాలి

డాక్టర్ చాపల శాంతకుమారి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మహిళా దినోత్సవం స్ఫూర్తితో హింస లేని సమాజం కోసం, సమాన హక్కుల సాధన కోసం ఉద్యమిద్దామని శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డాక్టర్ చాపల శాంత కుమారి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం నాడు స్థానిక సిఐ టియు కార్యాలయంలో ఐద్వా నగర కార్యదర్శి ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఒక మహిళ సంపూర్ణ ఆరోగ్యకరంగా ఉంటే మూడు తరాల వరకు ఆరోగ్యంగా ఉన్నట్లేనన్నారు. కార్యక్రమంలో శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ కల్పన, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి మహేష్, నగర ఉపాధ్యక్షులు జి రమేష్, శ్రీనివాసరావు, ఎస్ఎస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కళ్యాణి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సామ్రాజ్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ శాంతకుమారి

ఏపి శాక్స్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎమ్ ప్రత్యూష, కవయిత్రి సింహాద్రి జ్యోతిర్మయి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ నూనె అంకమ్మారావు, బీరం అరుణహరిశంకర్ పాల్గొన్నారు.

శక్తిసదన్‌లో..

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని మహిళాభ్యుదయ సమితి కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు తేళ్ల అరుణ, డాక్టర్ చాపల శాంతకుమారి, బొమ్మిరెడ్డి రాజ్యలక్ష్మి,

సహనానికి ప్రతీక మహిళలే..

సమాజంలో సహనానికి, ఓర్పుకి పెట్టింది పేరు మహిళలేనని ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో ముందస్తుగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఒంగోలు డి.ఐ.జి. డాక్టర్ పుష్పలత మాట్లాడారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..

స్త్రీ మూర్తికి పాదాభివందనం.కళ్లు తెరిచిన క్షణం నుంచి బంధం కోసం..
బాధ్యత కోసం.. కుటుంబం అభివృద్ధి కోసం.. అహర్నిశలు శ్రమిస్తూ అందరినీ
కనుపాపలా కాపాడుతూ, ఆత్మీయత పంచి, తనవారి కోసం కష్టించి, వారి భవిష్యత్తు ను
తీర్చిదిద్దే క్రమంలో తన ఇంటిని నందనవనం చేసే అమ్మకు అభివందనం..

- గైనిక్ సమస్యలు (Gynic disorders)
- స్త్రీ సంతానలేమి సమస్యలు (female infertility)
- మగవారి సంతానలేమి సమస్యలు (male infertility)
- చర్మవ్యాధి సమస్యలు (skin diseases)
- జనరల్ మెడిసిన్ (general medicines)
- ఐయి, షుగర్, థైరాయిడ్ మొ.
- అన్ని రకముల స్త్రీ సంబంధిత స్కానింగ్ సౌకర్యం కలదు
- మా ప్రత్యేకత PCOD (నీటి బుడగలు) మరియు FIBROID (గడ్డలకు) ఆపరేషన్ లేకుండా సంపూర్ణ చికిత్స చేయబడును

డా. షేక్ ఆయిషా ఫర్హానా
Family Physician (Un). M.D(A.M)
CGO (Gynec Expert)
Certified and Trained IUI infertility Specialist
Dp. Andrology and Embryology (ART)
Assisted Reproductive Technology
స్త్రీ వైద్య మరియు సంతానలేమి నిపుణురాలు

లైఫ్ హాస్పిటల్
కంభం
Complete life women care and fertility centre
సెల్ : 90148 15069, 93980 81760
ఫరాన్ ఫిరోజ్ ఖాన్
(Managing Director) Life Hospital

అధికారులతో సమావేశమైన కలెక్టర్ వెంకట మురళి

గురుకుల పాఠశాల్లో మౌలిక వసతులు కల్పించాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల్లో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. నర్సాయపాలెంలోని గురుకుల పాఠశాల అభివృద్ధిపై అధికారులతో శుక్రవారం తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునే అవకాశాలు కల్పించాలని చెప్పారు. శ్రీ పమిడి అంకమ్మ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 350 మంది విద్యార్థులు చదువుతున్నారని చెప్పారు. ఇప్పటివరకు మరుగుదొడ్లు లేక విద్యార్థులు సామాజిక అవసరాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. యుద్ధ ప్రాతిపదికన రూ.3.5 లక్షలతో ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. 24 మరుగుదొడ్లు నిర్మించేలా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్‌కు దస్త్రం పంపాలని ఆదేశించారు. పాఠశాలకు వంటగది, విద్యార్థుల కోసం భోజనశాల ఏర్పాటు చేయాలన్నారు. క్రీడా మైదానాన్ని చదును చేయడానికి స్వచ్ఛంద సంస్థలు, లేదా దాతల సహకారం తీసుకోవాలన్నారు. విద్యార్థుల సమస్యలపై తక్షణమే స్పందించాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ అనంతరాజు, ఎస్‌ఎస్‌ఎ ఏపీసి నాగిరెడ్డి, పిఆర్ ఇంచార్జ్ ఎస్‌ఈ గౌడిపేరి రతన్ బాబు, ప్రధానాచార్యులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎఎస్పీ విఠలేశ్వర్

మాల్ ప్రాక్టీస్‌కి పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్ తెలిపారు. బాపట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల్లోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, మాల్ ప్రాక్టీస్ జరగకుండా చర్యలు తీసుకోవాలని, పరీక్ష పూర్తయిన తరువాత సీల్ వేసిన సమాధాన పత్రాలను తగిన ఎస్కార్ట్ తో సంబంధిత కార్యాలయాలకు చేర్చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించే అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తున్నామని అన్నారు.

పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం

ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలందరికీ పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని ఏపీఓ శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. మండలంలోని నల్లమల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. కూలీల హాజరు శాతాన్ని పరిశీలించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశంలో పనిచేసే కూలీలకు ఇబ్బందులు జరగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎఫ్‌ఏలకు సూచించారు. పనికి వచ్చిన కూలీలకు మాత్రమే హాజరువేయాలని సూచించారు.

పర్యాటకంగా మోటుపల్లిని అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మోటుపల్లి ప్రాచీన ప్రాశస్త్యాన్ని వెలుగులోకి తెస్తూ పర్యాటకంగా అభివద్ధి చేస్తామని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. మోటుపల్లి గ్రామం, మ్యూజియం నిర్మాణం, వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ సమావేశం కలెక్టర్ ఛాంబర్‌లో శుక్రవారం నిర్వహించారు. కాకతీయుల నాటి అభయ శాసనాలను తెలుగులో అనువదిస్తున్నామని చెప్పారు. పురావస్తు శాఖ పరిశోధకులు, శాసనాల పరిశోధకుల ద్వారా ఆ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. మూడు శాసనాల్లోని తాత్పర్యం ప్రజలందరికీ అర్థమయ్యేలా సాధారణ తెలుగు భాషలోకి అనువదిస్తూ రాళ్లపై చెక్కిస్తున్నామన్నారు. కోదండరామ దేవాలయానికి సమీపంలోని 5.8 ఎకరాల భూమికి సంబంధించిన దస్త్రాలు, వివరాలను సిసిఎల్‌ఏకు నివేదించాలని అన్నారు. ప్రస్తుతం ఆక్రమణలో ఉన్న ఆ భూమిని ఆక్రమణల నుండి వేరు చేయాలన్నారు. చినగంజాం మండలంలోని తుపాను షెల్టర్ ఎదురుగా ఉన్న 4.5 ఎకరాల ఖాళీ భూమిని విచారించాలన్నారు. సమీపంలోని 10.9 ఎకరాల భూమిని కోదండరామ స్వామి దేవాలయానికి కేటాయించే అంశంపై దృష్టి సారించాలన్నారు. 100 ఎకరాల పరిధిలోని బయోడైవర్సిటీ భూమిని పరిశీలించాలన్నారు. కాకతీయులు, చోళ రాజుల నాటి శాసనాలు, పంచలోహాలను చిన్నగంజాంలోనే భద్రపరచడానికి మ్యూజియం నిర్మించాల్సి ఉందని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన ప్రాచీన సంపద ప్రస్తుతం హైదరాబాద్, చెన్నై, విజయవాడ మ్యూజియంలలో ఉందన్నారు. వాటిని తెప్పించడానికి దస్త్రాలు సిద్ధం చేయాలన్నారు. ప్రాచీన కాలం నాటి బుద్ధుడి విగ్రహాన్ని భద్రపరిచేలా చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. జిల్లాస్థాయి కమిటీలో చర్చించిన అంశాలలో పురోగతి కనిపించేలా అధికారులు వేగంగా పనులు ప్రారంభించాలని ఆదేశించారు. వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధితో మోటుపల్లి మరింత ప్రాచుర్యం పొందనుందన్నారు. సమావేశంలో డిఆర్‌ఒ జి గంగాధర్ గౌడ్, చీరాల ఆర్డీఒ చంద్రశేఖర్, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సూర్యప్రకాశరావు, శాసనాల పరిశోధకులు డాక్టర్ బి రమేష్ చంద్రబాబు, ఫోరం ఫర్ బెటర్ బాపట్ల సంస్థ అధ్యక్షులు డాక్టర్ పిసి సాయిబాబు పాల్గొన్నారు.

మోటుపల్లి అభివృద్ధిపై చర్చిస్తున్న కలెక్టర్ వెంకట మురళి

జనరిక్ మందులపై అపోహలు వద్దు: కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జనరిక్ మందులు, మెడికల్ షాపులపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించుకోవాలని కలెక్టర్ జె వెంకట మురళి పేర్కొన్నారు. స్థానిక టీచర్స్ కాలనీలో ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ పరియోజన మందుల షాపును ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జనరిక్ మెడికల్ షాపుల్లో మందులు కొనుగోలు చేసి 50శాతం ఖర్చులు తగ్గించుకోవచ్చని అన్నారు. దేశంలో ఫార్మా సూటికల్ కంపెనీలు, పరిశోధన కేంద్రాలు ప్రైవేట్ రంగాలన్నారు. అందువల్ల మందులు తయారీ, పరిశోధన హక్కులు ఫార్మ సూటికల్ కంపెనీలు కలిగి ఉన్నాయన్నారు. ఫార్మాసూటికల్ ప్రైవేట్ కంపెనీలు పేటెంట్ హక్కులు ఉన్నంతకాలం అధిక ధరలకు మందులను విక్రయిస్తున్నారన్నారు. మందులు తయారీపై ఫార్మర్ సూటికల్ కంపెనీలకు కాలపరిమితి ముగిసిన తర్వాత జనరిక్ మందుల షాపులు వాటిని తక్కువ ధరకు ప్రజలకు విక్రయిస్తున్నారన్నారు. జనరిక్ మందుల షాపుల్లో కూడా ప్రైవేట్ మందుల షాపుల్లో విక్రయించే మందుల లాగా ఉంటాయని అన్నారు. వాటిల్లో ఎలాంటి తేడాలు ఉండవని ప్రజలందరు గమనించాలని అన్నారు. జనరిక్ మందుల షాపుల్లో దీర్ఘకాలిక వ్యాధులతో షుగర్, బీపీ, కిడ్నీ సమస్యలు, క్యాన్సర్ వంటి రోగాలకు ఎక్కువ శాతం తక్కువ ధరకు కొనుగోలు చేసుకుని ఖర్చులను తగ్గించుకో వచ్చని సూచించారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ విజయమ్మ, ఆర్‌డిఒ పి గ్లోరియా, కమిషనర్ రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు.

జన ఔషధ కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్ వెంకట మురళి

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజాభివృద్ధి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం, సమాజం బాగుంటుందని ఎస్పి ఏఆర్ దామోదర్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక పోలీస్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆస్టర్ రమేష్, కిమ్స్, ఒమెగా కేన్సర్ హాస్పిటల్స్ సౌజన్యంతో చేపట్టిన శిభిరంలో మహిళలకు డాక్టర్లు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 7వరకు మహిళా సాధికార వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాలలు, కళాశాల విద్యార్థినులకు ఓపెన్ హౌస్, వ్యాసరచన, వక్తత్వం, చిత్రలేఖన పోటీలు, విద్యార్థిలకు సెల్ఫ్ డిఫెన్స్, వైద్య శిబిరం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్‌పి అశోక్ బాబు, ఎఆర్ డిఎస్‌పి శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కెవి రాఘవేంద్ర, ట్రాఫిక్ సిఐ వై పాండు రంగారావు, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య, ఆర్ఐ సీతారామిరెడ్డి, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, డాక్టర్లు జెథేరాజ్, లావణ్య, శ్యామ సుందరి, శిల్ప, ప్రియాంక, మహమ్మద్ జహంగీర్ సుల్తాన్, ఆనంద్ యాదవ్, హైందవి, ప్రియదర్శిని, కిరణ్ కుమార్ రెడ్డి, రామాంజనేయులు, ప్రవీణ, శుభశ్రీ పాల్గొన్నారు.

కురిచేడు : మండల కేంద్రమైన కురిచేడులో లయన్స్ క్లబ్ కురిచేడు ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సభకు వివి రమణారావు అధ్యక్షత వహించారు. సభలో లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మన్ అర్సిమాను రామాజంనేయులు మాట్లాడారు. 10మంది మహిళామణులను ఘనంగా సత్కరించారు. తహశీల్దారు జి రజిని కుమారి, ఎంపిపి బెల్లం కోటేశ్వరమ్మ, హెచ్ఎం మాధవిలత, రాఘవేంద్ర ఉన్నత పాఠశాల హెచ్ఎం జె అన్నపూర్ణ శాంతి, కెజిబివి ప్రత్యేక అధికారిణి పద్మ, నక్క విజయకుమారి, లైబ్రేరియన్ సుమతి, మూజిబిన్. కన్యకా మహిళా పువ్వాడ సుజాత, పొట్లపాడుకు చెందిన సుబ్బలక్ష్మిని ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమణారావు, ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ, డైరక్టర్లు సూరె నాసరయ్య గుప్తా, వంకాయలపాటి శ్రీనివాసరావు, ఇందూరి నర్సిరెడ్డి, గ్రంధిశిల అల్లూరి నాగరాజు, పొలేపల్లి లక్ష్మీ నారాయణ, కొపురావూరి చిన్న బుజ్జి, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

మహిళా సిబ్బందికి వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

సమావేశంలో మాట్లాడుతున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డి

వైఎస్సార్ విగ్రహానికి అవమానం

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలులోని రెడ్డి హాస్టల్ వద్ద ఉన్న డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి అవమానం జరిగిందని, ఆయన విగ్రహానికి టిడిపి జెండాలు కట్టడం, కండువాలు వేయడం టిడిపి నాయకుల పనేనని వైసిపి ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి నాయకులు దామచర్ల కుటుంబంలో ఉన్న విభేదాల కారణంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. వారి మధ్య విభేదాలు ఉంటే వారి ఇళ్ల వద్ద పరిష్కరించుకోవాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు ప్రజలు క్షమించరని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై పోలీసులు విచారించి, కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము కూడా ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు. తాము ఇలా చేస్తే చూస్తూ ఊరుకుంటారాని ప్రశ్నించారు. ఒంగోలులో బాలినేని శ్రీనివాసరెడ్డి పార్టీ వీడినంతమాత్రాన తమ పార్టీకి జరిగే నష్టం ఏమీ లేదని వ్యాఖ్యానించారు. సమావేశంలో వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి చుండూరి రవిబాబు, రాష్ట్ర నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ నిర్వహణకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

అంతర్జాతీయ మహిళా దినోత్సవం రేపల్లెలో ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రేపల్లె ఎంసీఏ హాల్‌లో నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చూడాలని అధికారులకు చెప్పారు. గ్రామీణ అభివద్ధి సంస్థ ద్వారా 500 స్వయం సహాయక సంఘాలకు రూ.100 కోట్ల రుణాలు పంపిణీకి, మెప్మా ఆధ్వర్యంలో రూ.13.68 కోట్ల రుణాలు, పరిశ్రమలశాఖ ద్వారా పీఎంఈజీపి పథకం క్రింద 50 మంది లబ్ధిదారులకు రూ.5కోట్ల రుణాలు మంజూరు ఉత్తర్వులు అందజేయడానికి, రేపల్లె మున్సిపాలిటీలో మహిళలకు కుట్టు సెంటర్‌ను ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. మావేశంలో జెసి ప్రఖర్ జైన్, ఎఎస్‌పి విఠలేశ్వర్, డిఆర్‌ఒ జి గంగాధర్ గౌడ్, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా పౌరసరఫరాల అధికారి విలియమ్స్, ఎస్ఎస్ఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగిరెడ్డి, రేపల్లె ఆర్‌డిఒ రామలక్ష్మి పాల్గొన్నారు.

విఆర్ఎ కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న దృశ్యం

విఆర్ఎ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని మునగపాడు గ్రామానికి చెందిన విఆర్ఎ ఉప్పలపాటి పాపారావు గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్, కార్యాలయ సిబ్బంది పాపారావు కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ప్రభుత్వం తరుపున తహశీల్దార్ ఆవుల సురేష్ ఆధ్వర్యంలో మట్టి ఖర్చులు నిమిత్తం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పి శ్రీనివాసులు, కైపు అంజిరెడ్డి పాల్గొన్నారు.

వివక్ష లేని సమాజం కోసం కృషి

ప్రజాశక్తి - అద్దంకి

మహిళలు, బాలికలు పట్ల వివక్షత లేని సమాజాన్ని రూపొందించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరిశపాడు సిడిపిఒ ఎ. కృష్ణకుమారి తెలిపారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ, మహిళ శిశు సంక్షేమ శాఖ, హెచ్ఐవి/ఎయిడ్స్ నిర్మూలన సమీకృత వ్యూహం (దిశా) దాట్ల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ మహిళలపై దాడులు అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మహిళా చట్టాల పరిరక్షణ కోసం కృషి చేయాలన్నారు. ఎంఇఒ బి. సుధాకరరావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.. మహిళల పట్ల బాలికల పట్ల వివక్షత చూపరాదని తెలిపారు. హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి.సాగర్ మాట్లాడుతూ మహిళలు విద్యా, వ్యాపార, రాజకీయ రంగాలలో రాణించాలన్నారు. అందుకు తగిన ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు అనంతరం మహిళల కోసం నిరంతరం మంచి సేవలు అందిస్తూ కషి చేస్తున్న అద్దంకి మండలం తిమ్మాయపాలెం ఎలిమెంటరీ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయ ఎరాలు కె.రామలక్ష్మి ఉత్తమ ఉపాధ్యాయురాలు, ఎస్ నాగ మల్లిక, సిడిపిఒ కష్ణకుమారి, ఎపిఎం గాయత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు ఇందిరా, అరుణాదేవి, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ ప్రోగ్రాం మేనేజర్ డిసి హెచ్. కోటేశ్వరరావు, ఎఎన్ఎం రాధ, అవుట్చ్ వర్కర్లు సామ్రాజ్యం, కరుణ, మల్లేశ్వరి, పార్వతి శివ పార్వతి, విద్యార్థినులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా : చట్టసభలలో 50 శాతం రిజ్వరేషన్లు మహిళలు వచ్చినప్పుడే మహిళల అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ జెఎసి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. అనంతరం మహిళా ఉద్యోగులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించారు. క్రీడా పోటీలను కలెక్టర్ సందర్శించి ఉత్సాహంగా పాల్గొన్న మహిళ ఉద్యోగినులను అభినందించారు. అనంతరం మహిళా అధికారులు ఆర్‌డిఓ పి. గ్లోరియా. జిల్లా ఖజానా శాఖ అధికారి కామేశ్వరి, జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల అధికారి కె. సుభాషిని, సిడిపిఒ లక్ష్మీపార్వతిని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఒ శ్రీనివాస్, డిఎస్‌డిఒ పాల్ కుమార్, ఏపీ జేఏసీ చైర్మన్ సురేష్, మహిళ విభాగం చైర్ పర్సన్ రజిని, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

చీరాల : స్థానిక వైఎ. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నాబార్డ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. డిజిటల్ కరెన్సీపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నాబార్డు జిల్లా డెవలప్మెంట్ మేనేజర్ జె. రవికుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండి దేశ ఆర్థిక అభివద్ధిని ముందుకు తీసుకు వెళ్తున్నారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.మురళి మాట్లాడుతూ నాబార్డ్ ఆధ్వర్యంలో తమ కళాశాలలో ఈ వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీదేవి, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నీలా కుమారిని నాబార్డ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు నాదెండ్ల కోటేశ్వరరావు, కళాశాల సిబ్బంది డాక్టర్ వై.చిన్నారావు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆత్మ ధైర్యంతో ముందుకు సాగాలని చీరాల డిఎస్‌పి మహమ్మద్ మోయిన్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలలో భాగంగా చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సిఇసి కాలేజ్ క్యాంపస్ లో రూరల్ సిఐ శేషగిరిరావు, ట్రైనీ డిఎస్‌పి, ఈపురుపాలెం ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఉమెన్ హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మేదరమెట్ల : మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మేదరమెట్లలోని అన్ని పాఠశాలల విద్యార్థినులకు వ్యాస రచన, పెంటింగ్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. విజేతలకు అద్దంకి రూరల్ సిఐ డి.మల్లికార్జునరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లూరు : అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ విజయలక్ష్మి అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా విద్య చట్టాలు, హక్కులు, బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకోవలసిన చర్యలపై వివరించారు. బాల్య వివాహాల వలన జరిగే అనర్థలను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, కిషోర్ బాలికలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సంతమాగులూరు : బాలికలు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు నాగబోతు సుజాత తెలిపారు. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒ డి.సుధ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం హనుమంతరావు మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలో ముందు ఉన్నారన్నారు. ఎలాంటి సంక్లిష్ట పరిస్థితులనైనా ఎదుర్కొనేలా ఎదగాలని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీలు, మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు అట్లా పెద్ద వెంకటరెడ్డి, తేలప్రోలు రమేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె. రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందు వరుసలో నిలవాలని ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టిసి.రవిచంద్ర కుమార్ తెలిపారు. పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవిచంద్ర కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఒక్క మహిళను బలపరిస్తే ఆమె తన కుటంబాన్ని బలపరుస్తూ సమాజ అభివద్ధి, దేశ అభివధికి పాటుపడుతుందన్నారు. నేడు మహిళలు వివిధ రంగాలలో ముందడుగు వేస్తున్నారంటే అందుకు కారణం వారి పోరాటాల వెనుక నిలబడిన ఎందరో మహిళామణులు చేసిన శ్రమ ఫలితమని తెలిపారు. మహిళకు భద్రత, ఆరోగ్య సంరక్షణను పెంపొందిచడంతో పటు మహిళా సాధికారిత ద్వారా స్వతంత్ర నిర్ణయాలను తీసుకొనే వాతావరణం కల్పించాలన్నారు. ఇంటికి, సమాజానికి వెలుగునిస్తున్న మహిళలు ప్రస్తుతం పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. ఇదే ఒరవడి కొనసాగిస్తూ మరింత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్చూరు : మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని సిడిపిఇ సుభద్ర తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలోలలో భాగంగా శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి అంగన్‌వాడీలు కషి చేయాలన్నారు. అనంతరం మహిళలకు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె : మహిళలు లేని సమాజాన్ని ఊహించలేమని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మహిళలు లేకపోతే సమాజం అంధకారమవుతుందన్నారు. స్త్రీ తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా కుటుంబ బాధ్యతలను చక్కదిద్దుతూ పురుషులకు విశేషమైన సేవలందిస్తున్న మహనీయురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకుడు మలిశెట్టి సాయి , లీగల్ సెల్ నాయకులు మెండు సుబ్బారావు, సురేష్, మహిళలు పాల్గొన్నారు.

వేటపాలెం : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పందిళ్ళపల్లి హైస్కూల్‌లో శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించారు. ప్రధాన ోపాధ్యాయుడు ఎం.శేఖరరావు అనుమతితో ఫిజికల్ డైరెక్టర్స్ కర్ణ నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు మహిళా సిబ్బంది మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్, లెమన్ స్పూన్, షూటింగ్ బాల్, మెమరీ గేమ్ తదితర ఆటల పోటీలు నిర్వహించారు. మ్యూజికల్ చైర్స్‌లో బత్తుల నీలిమ, చైతన్య, షా టింగ్ బాల్‌లో నసీమా, శంఖం లలితా పరమేశ్వరి, లెమన్ అండ్ స్పూన్‌లో నసీమ, బత్తుల నీలిమ, మెమరీ గేమ్‌లో సంతోషమ్మ, బత్తుల నీలిమ వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. టగ్ ఆఫ్ వార్‌లో చైతన్య గ్రూపు విజేతగా నిలిచింది. విజేతలకు సోమవారం బహుమతులు అందజేయనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఆటల పోటీలను స్టాప్ సెక్రటరీ బుద్ధి మోహన్ రావు, ఉమ్మిటి వేణుగోపాలరావు,నరసింహం, నారాయణ, ఎద్దు రత్నం, గుంటూరు శివశంకర్ పర్యవేక్షించారు.

వేమూరు : మహిళలు చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శకుంతల తెలిపారు. చుండూరు సెక్టార్ పరిధిలో దుండిపాలెం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకుతల మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాలికలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలన్నారు. విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, మహిళలు, పాల్గొన్నారు.

రేపల్లె : మహిళా చట్టాలు, వాటి వల్ల కలిగే ప్రయోజనాల గురించి మహిళలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి టి.వెంకటేశ్వర్లు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలకు చట్టాలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలకు సంబంధించిన అనేక చట్టాలు ఉన్నాయని వాటి వలన కలుగుతున్న ప్రయోజనాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కొండపల్లి శ్రీనివాసరావు, హరికుమార్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ శివజ్యోతి, పారా లీగల్ వాలంటీర్లు నాగమల్లేశ్వరరావు, ఆలా మోషే, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

బాపట్లలో తాడులాగు పోటీలను పరిశీలిస్తున్న కలెక్టర్ వెంకట మురళి

అద్దంకిలో మాట్లాడుతున్న సుధాకర్‌రావు

చీరాలలో డాక్టర్ శ్రీదేవిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మహిళల భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేటపాలెం ఎస్ఐ ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేడు మహిళలు అత్యాచారాలు, మోసాలకు, వంచనలకు గురవుతున్నట్లు తెలిపారు. కళాశాల విద్యార్థినులకు వీడియో ద్వారా సినిమా క్లిప్లింగ్‌ల ద్వారా మహిళ భద్రతపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ తల్లి తండ్రులు తలదించుకునే విధముగా ప్రవర్తించరాదని తెలిపారు. బంగారు ఆభరణాలను ధరించినప్పుడు తగిన జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. సెల్ ఫోన్‌ను జాగ్రత్తగా ఉపయోగించాలన్నారు. బెట్టింగ్, లోన్ యాప్‌లను ఉపయోగించరాదని తెలిపారు. సముద్ర తీరం వెంబడి 15 సిసి కెమెరాలను ఏర్పాటు చేసి సమీప పోలీస్ స్టేషన్లకు అనుసంధానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు, ప్రిన్సిపల్ కె. జగదీష్ బాబు, కళాశాల విద్యార్థినులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

14న జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ

ప్రజాశక్తి వేటపాలెం

జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని సెంట్రల్ ఆంధ్ర కన్వీనర్ అలా అనీల్ కుమార్ కోరారు. మండల పరిధిలోని దేశాయిపేటలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 14న పిఠాపురంలో నిర్వహిస్తున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జనసైనికులు, వీర మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్‌కె. నాయుడు, పసుపులేటి సాయి కుమార్, తోట అశోక్ చక్రవర్తి, గొర్ల రఘురాం, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ చేనేత వికాస విభాగం ఉపాధ్యక్షుడు పింజల సంతోష్, బూడిద వరహాలరావు, నుతక్కి రాకేష్, గంటా సూర్య తేజ, చెరుకూరి లోకేష్, వయల రవి, ప్రసాద్ మరియు జనసేన వీర మహిళ కారంపూడి పద్మినీ, జనసేన పార్టీ చేనేత వికాస విభాగం ఉపాధ్యక్షురాలు బూడిద సౌజన్య పాల్గొన్నారు.

'ఆదరణ-3'పై సమావేశం

ప్రజాశక్తి -యద్దనపూడి : స్థానిక మండల పరిషత్ కార్యాలయం 'ఆదరణ -3'పై మండలస్థాయిలో సమావేశం నిర్వహించారు. కులవృత్తి సంఘాల నాయకులు మరియు ప్రజా ప్రతినిధులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. వత్తి దారులకు ఆధునిక పనిముట్లు నాణ్యత పరంగా మంచి కంపెనీల ఏజన్సీల ద్వారా పనిముట్లు పంపిణీపై చర్చించి సూచనలు, సహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఎంపిడి కష్ణ మాట్లాడుతూ వతిదారులు ఆదరణ -3 పథకాన్ని ఉపయోగించుకొని తమ వతి పట్ల అంకిత భావంతో చేసి ఆర్థికంగా అభివద్ధి చెందాలన్నారు.ఈ కార్యక్ర మంల కార్యదర్శులు రాణి, శ్రీను, మోహన్ బాబు, నాయకులు సీతయ్య,ం ్ంగయ్య చౌదరి, నాగేశ్వరరావు, సుబ్బా రామయ్య, సతీష్, రంగారావు, తారక ,పాల్గొన్నారు.

దేశాయిపేట హైస్కూల్‌లో తనిఖీ

ప్రజాశక్తి - వేటపాలెం : మండల పరిధిలోని దేశాయిపేట హైస్కూల్‌ను చీరాల డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డి. గంగాధర్ రావు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గంగాధర్‌రావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యే వరకూ పాఠశాలకు సక్రమంగా వచ్చేలా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడానికి చీరాల డివిజన్ లోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలన్నారు. ఎప్పటికప్పుడు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బందితో సమీక్షా సమావేశాలను నిర్వహిస్తూ సిలబస్ కవరేజ్, నోట్ బుక్స్ కరెక్షన్, లెసన్ ప్లాన్స్, డైరీలు, విద్యార్థుల యొక్క గ్రేడ్స్‌ను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఎంఇఒ ఐ. పురుషోత్తం, దేశాయిపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

- సభా వేదిక, గ్యాలరీల ఏర్పాట్లు పూర్తి
- ముఖ్యమంత్రి ప్రయాణించే దారి పొడవునా బారికేడ్లు

సభా వేదికను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. స్థానిక తర్లపాడు రోడ్డులోని సాయి బాలాజీ స్కూల్ ఎదురుగా సభాప్రాంగణంతో పాటు అల్లూరి పోలేరమ్మ దేవస్థానం ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో కార్యకర్తలతో ముఖాముఖి.. అదేవిధంగా కొండే పల్లి రోడ్డులో ఉన్న మైదానంలో హెలీప్యాడ్ నిర్మాణం పూర్తి చేశారు. శుక్రవారం ఎస్పీ దామోదర్ ఆధ్వర్యంలో సీఎం ప్రయాణించే మార్గంలో వాహనాలతో ట్రయల్ రన్ వేశారు. కలెక్టర్ తమీమ్అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పర్యటన సాగేది ఇలా...

శనివారం ఉదయం 10:00 గంటలకు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసం నుండి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బయలు దేరతారు. 10:45 నిమిషాలకు మార్కాపురం మండల పరిధిలోని నరసింహపురం గ్రామ ఇలాకాలో ఏర్పాటుచేసిన హెలీ ప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10:45 నిమిషాల నుండి 10:55 నిమిషాల వరకు ప్రజాప్రతినిధులు ఇతరుల వద్దనుండి వినతులు స్వీకరిస్తారు. 10:55 నిమిషాల నుండి 11: 15 నిమిషాల వరకు ప్రజాప్రతినిధులతో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. 12:00 అధికారులు ఏర్పాటుచేసిన స్టాల్స్ సుదర్శన, రుణాల పంపిణీ, పలు పథకాల ప్రారంభోత్సవం జరుగుతుంది. మధ్యాహ్నం 1:00 నుండి 2:30 నిమిషాల వరకు మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రసంగిస్తారు. 2:35 నిమిషాలకు రోడ్డు మార్గాన ప్రత్యేక వాహనంలో బయల్దేరి అల్లూరి పోలేరమ్మ దేవస్థానం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన శిబిరంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం, సాయంత్రం 4:05 నుండి 4:30 వరకు జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం తదనంతరం రోడ్డు మార్గాన హెలిప్యాడ్‌కు పయనం. 4.42 నిమిషాలకు హెలికాప్టర్ ఎక్కి 05: 27 నిమిషాలకు ఉండవల్లి లోని ఆయన నివాసానికి చేరుకుంటారు.

ప్రజాప్రతినిధుల పరిశీలన

ఈ సందర్భంగా అల్లూరి పోలేరమ్మ దేవస్థానం ఎదురుగా ఏర్పాటుచేసిన సభా వేదిక ఏర్పాట్లను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి మంత్రి డోలా వీరాంజనేయ స్వామి పరిశీలించారు.

స్థానిక సమస్యలపై

నేటి నుంచి ప్రజాచైతన్య యాత్రలు

- వెలిగొండ ప్రాజెక్టు గురించి ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి
- ఎన్నికల హామీలు నెరవేర్చేందుకు నిధులు కేటాయించాలి
- ప్రజల పక్షం వహించండి
- ప్రజాప్రతినిధులకు సిపిఎం సూచన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా వాసుల ఎన్నికల హామీలు నెరవేర్చేందుకు, ప్రకాశం జిల్లా సమగ్ర అభివద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలైనా వెలుగొండ ప్రాజెక్ట్, జిల్లా అభివద్ధిపై దష్టి లేదని, శనివారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి మార్కాపురం పర్యటన నేపథ్యంలో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు నిధుల కేటాయింపులపై స్పష్టమైన ప్రకటన చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు సుందరయ్య భవన్‌లో ఆ పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు, జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాబు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాకు అత్యంత కీలకమైన 24 మండలాల ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించే వెలిగొండ ప్రాజెక్టుపై గత ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రాజెక్టు పూర్తయిందని జాతికి అంకితం చేస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేస్తామని రూ.4000 కోట్లు అవసరం అవుతాయని తామే ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించి, ఈ బడ్జెట్లో కేవలం రూ.359 కోట్ల మాత్రమే కేటాయించటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఉద్యమాలు, ఆందోళనల ఫలితంగా ప్రకాశం జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించిన కేంద్రం ఆ మేరకు నిధులు కేటాయించక పోవటం విచారకరమన్నారు. జిల్లా సమగ్ర అభివద్ధికి రూ.10,000 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నా, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని దుయ్యబట్టారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇటువంటి సమస్యలపై ఈ నెల 8 తేదీ నుంచి 17వ తేదీ వరకు ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ చైతన్య యాత్రలలో జిల్లా స్థాయి నాయకత్వం నుంచి గ్రామస్థాయి కార్యకర్త వరకు గ్రామాల్లో సమస్యల అధ్యయనం చేయడం, సమస్యలపై ప్రజలను చైతన్యం చేస్తామని చెప్పారు. వెలుగొండ ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని, జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఈ నెల 20న మార్కాపురం, కనిగిరి ఆర్డీవో కార్యాలయాల వద్ద, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళనలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ వివిధ సందర్భాల్లో ప్రకాశం జిల్లా గురించి ప్రస్తావించినప్పటికీ బడ్జెట్లో జిల్లా గురించి ప్రస్థావన లేకపోవటం విచారకరమన్నారు. ప్రజల పక్షం వహించవలసిన ప్రజా ప్రతినిధులు అభివృద్ధి విషయంలో ముఖం చాటేసే పరిస్థితి ఏర్పడడం విచారకరమన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులతో పాటు విద్య,వైద్యం, సాగునీరు, తాగునీరు వంటి మౌలిక వనరుల కల్పనకు నిధుల విషయమై మంత్రులు, శాసనసభ్యులు ముఖ్యమంత్రితో చర్చించి, జిల్లాకు అవసరమైన నిధులు కేటాయించేందుకు బడ్జెట్ సవరణపై ఒత్తిడి తేవాలని సూచించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ అభివద్ధిపై జిల్లా వాసులు పెట్టుకున్న ఆశలు బడ్జెట్ ప్రకటనతో ఆవిరయ్యాయన్నారు. జిల్లాలో వలసలు నిలువరించేందుకు ఏడాదికి 200 రోజులు పనిదినాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని, శనగ, మిర్చి, పొగాకు వంటి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజాచైతన్య యాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు.

సిఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం

ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురం ప్రాంత అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.సోమయ్య డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టు, మార్కాపురం జిల్లా, ప్రభుత్వ మెడికల్ కళాశాలపై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక కోర్టు సెంటర్‌లో నిరసన కార్యక్రమం శుక్రవారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశ అభివద్ధికి ఉన్న ఏకైక మార్గం వెలిగొండ ప్రాజెక్టు అనేది అందరికీ తెలిసిందేనన్నారు. ఆ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని కోరారు. వచ్చే వరదల సీజన్ నాటికి వెలిగొండ జలాలను ప్రజలకు అందించాలన్నారు. బడ్జెట్ సవరణ చేసి రూ. రెండు వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వెంటనే ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మార్కాపురం జిల్లా ప్రకటించి మార్కాపురానికి వస్తానని ముఖ్యమంత్రి చెప్పిన మాటకు కట్టుబడి శనివారం నాటి బహిరంగ సభలో మార్కాపురం జిల్లా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం మెడికల్ కాలేజీని వెంటనే పూర్తిచేసి ప్రభుత్వ నిర్వణంలో నడపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు డీకేఎం రఫీ, గుమ్మా బాలనాగయ్య, నాయకులు పి రూబెన్, షేక్ నన్నేషా, జె.నాగరాజు, విక్టర్, పి మల్లికార్జున, నాగయ్య, రాజబాబు, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

సీనియారిటీ జాబితాలో తప్పులను సవరించాలి: యుటిఎఫ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లా విద్యాశాఖ కార్యాలయం విడుదల చేసిన ఉపాధ్యాయుల జనరల్ సీనియారిటీ జాబితాలోని తప్పులను సవరించాలని యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్. అబ్దుల్ హై, డి. వీరాంజనేయులు ఓ ప్రకటనలో కోరారు. టిఐయస్ ప్రకారం మాత్రమే ఉపాధ్యాయులు సీనియారిటీ జాబితాలను తయారు చేశామని అధికారులు చెబుతున్నప్పటికి జాబితాలో డిఎస్‌సి, మేనేజ్‌మెంట్ల వారీగా అనేక తప్పులు దొర్లాయన్నారు. వీటి సవరణ కోసం నేరుగా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వచ్చి గ్రీవెన్స్ ఇవ్వాలని తెలియజేశారు. ఎంఇఒలతో తగిన రుజువులతో గ్రీవెన్స్ ఇచ్చే ఏర్పాట్లు చేసి జాబితాలోని తప్పులను సవరించాలని కోరారు.